## క్లుప్తంగా

### సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక

**చిట్యాల:** దేవరకొండలో జరిగిన సీపీఐ జిల్లా కమిటీ సమావేశాల్లో చిట్యాల మండలానికి చెందిన ముగ్గురు నాయకులు జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన బొడిగె సైదులుగౌడ్, చిట్యాల మున్సిపాలిటీకి చెందిన ఎండీ.అక్బర్ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన జిల్లా యాదయ్య ప్రత్యేక ఆహ్వానితుడిగా ఎంపికైనట్లు గురువారం తెలిపారు.

### బీసీ రిజర్వేషన్లు పకడ్బందీగా అమలు చేయాలి

**చిట్యాల:** బీసీ రిజర్వేషన్‌లను పకడ్బందీగా అమలు చేయాలని కోరుతూ గురువారం బీసీ సంఘం జిల్లా నాయకుడు అమరోజు గోవర్ధన్ చిట్యాలలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో జానాచారి, బ్రహ్మాచారి, యాదగిరి, వెంకన్న, శ్రీరాములు, మల్లేష్, షేక్ కరీం, మల్లికార్జున్, మహేష్ పాల్గొన్నారు.

### బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలిగా యాదమ్మ



**నాంపల్లి:** బీసీ సంక్షేమ సంఘం మండల మహిళా అధ్యక్షురాలిగా నాంపల్లికి చెందిన బిరుదోజు యాదమ్మ(ఉష) నియమితులయ్యారు. ఈమేరకు గురువారం సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.

### నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**నార్కట్‌పల్లి:** ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు పనులు, విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు నరికివేస్తున్నందున నార్కట్‌పల్లిలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ట్రాన్స్‌కో ఏఈ కె. చంద్రశేఖర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. కూరగాయల బజార్ నుంచి హోటళ్లు, వైఎస్ఆర్ కాలనీ, మునుగోడు రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ప్రజలు సహకరించాలని కోరారు.

### నేడు ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**నకిరేకల్ :** పట్టణంలోని శ్రీ షిరిడీ సాయి కల్యాణ మండపంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించనున్నట్లు డీపీఎం మోహన్‌రెడ్డి, నకిరేకల్ ఐకేపీ ఏపీఎం నరహరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంబరాలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, డీఆర్‌డీఓ వై.శేఖర్ రెడ్డి హాజరవుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాల్లోని 4963 స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, వడ్డీ రాయితీ రూ.4.92 కోట్ల చెక్కుల పంపిణీ చేయనున్నట్లు వివరించారు. 718 సంఘాలకు స్త్రీనిధి కింద బ్యాంక్ రుణాల చెక్కులు, ప్రమాద బీమా చెక్కులను అందజేయనున్నట్లు తెలిపారు.

### ఉచిత వైద్య శిబిరం

**నాంపల్లి:** మండల కేంద్రంలోని కేజీబీవీ, జూనియర్ కళాశాలలో గురువారం సుమారు 258 మంది విద్యార్థులకు డాక్టర్లు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

### ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న అశ్వద్ధామరెడ్డి

**కనగల్:** మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గురువారం ఉమ్మడి జిల్లా బస్ డిపోల ఆర్టీసీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. టీఎంయూ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామరెడ్డి మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘం కృషి చేస్తుందన్నారు. అనంతరం సంఘం నాయకులకు కార్మికులు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సమావేశంలో టీఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.శంకర్, రాష్ట్ర కార్యదర్శులు రాజలింగం, శ్రీదేవి, జి శ్రీనివాస్, సత్యనారాయణ, ఎంపీ రావు, నిరంజన్, చంద్రకళ, సుజాత, రాజేందర్, మల్లేష్ పాల్గొన్నారు.

### హామీ అమలు చేసిన ఎమ్మెల్యే

**మర్రిగూడ:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు. మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన చామకూరి తిరుపతయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి.. బాధితుడు తిరుపతయ్యకు మెరుగైన చికిత్స కోసం అయ్యే వైద్య ఖర్చులు తానే భరిస్తానని ఇటీవల హామీ ఇచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్యే సొంత ఖర్చులతో ఆస్పత్రిలో తిరుపతయ్యకు చికిత్స అందిస్తున్నారని గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ తెలిపారు.

# అదును దాటిపోతోంది..

- తగ్గిన భూగర్భ జలాలు
- ఆగిఆగి పోస్తున్న బోర్లు
- ఇప్పటికీ పూర్తి కాని వరి నాట్లు
- ఆందోళనలో అన్నదాతలు



ఎల్లమ్మగూడెం సమీపంలో నారుమడి



ఆగి ఆగి పోస్తున్న బోరు

**తిప్పర్తి :** వానాకాలం వ్యవసాయ సీజన్‌లో అన్నదాతలకు ఆదిలో ఇబ్బందులు తప్పడంలేదు. వానాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందు వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులకు సాగు కష్టతరంగా మారింది. ఎన్నో ఆశలతో వ్యవసాయ సీజన్ మొదలుపెట్టిన రైతులకు ఇబ్బందులు తప్పేలా లేవు. జూలై మూడో వారంలో తిప్పర్తి మండలంలో ప్రతి సంవత్సరం 90 శాతం మేర వరి నాట్లు పూర్తయ్యేవి. కానీ ఈ సంవత్సరం తిప్పర్తి మండలంలో ఇంకా యాభై శాతం కూడా నాట్లు వేయలేని పరిస్థితి నెలకొంది.

**ముందస్తు నారు పోసుకుని..**

భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో బోర్లు ఆగిఆగి పోస్తున్నాయి. బోర్లు పూర్తిస్థాయిలో పోయకపోవడంతో రైతులు తమకున్న వ్యవసాయ భూమిలో సగం కూడా నాట్లు వేసుకోలేని పరిస్థితి నెలకొంది. సీజన్ దాటిపోతుండడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. గత సంవత్సరం వానాకాలం సీజన్‌లో తిప్పర్తి మండల వ్యాప్తంగా సుమారు 30వేల ఎకరాల్లో వరిసాగు చేశారు. కానీ ఈ సీజన్‌లో ఇప్పటివరకు పదివేల ఎకరాల్లో కూడా వరిసాగు చేయని పరిస్థితి నెలకొంది. వర్షాలు కురుస్తాయనే ఆశతో రైతులు ముందస్తు నారు పోసుకుని నాట్లు వేయడానికి ఎదురు చూస్తున్నారు. కొంత మంది రైతులు వేసిన నారు ముదిరిపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. వాతావరణం వేసవిని తలపించేలా ఉందంటూ వాపోతున్నారు. అదును దాటిపోతోంది.. పదును ఆరిపోతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణం ఇలానే కొనసాగితే నాటు వేసిన పొలాలు కూడా ఎండిపోయేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిస్ట్రిబ్యూటరీల ద్వారా నీటిని విడుదల చేసి చెరువులు నింపితే భూగర్భ జలాలు పెరిగి బోర్లు పోస్తాయని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

#### నీళ్లు లేక నాటు వేయలేకపోయాను



గత సంవత్సరం జూలై నెలలో ఇప్పటికే రెండు ఎకరాల వరకు నాటు వేశాను. ఈసారి వర్షం లేక బోరు పోయడంలేదు. నీళ్ల లేక ఇప్పటివరకు ఆ రెండు ఎకరాలు కూడా నాటు వేయలేకపోయాను. ఎల్ల మ్మగూడెం చెరువు నిండితే నీళ్ల పుష్కలంగా దొరుకుతాయి. బోర్లు బాగా పోస్తాయి. లేకుంటే ఈసారి వ్యవసాయం పడావుగా ఉండాల్సిదే.

– ముసలయ్య, రైతు, ఎల్లమ్మగూడెం, తిప్పర్తి

#### బోర్లు సక్రమంగా పోయడం లేదు



నాకు మొత్తం ఎనిమిది ఎకరాల పొలం ఉంది. గత సంవత్సరం ఈ సమయానికి ఎనిమిది ఎకరాల్లో వరి నాటు వేశాను. ఈసారి బోర్లు సరిగ్గా పోయడంలేదు. దీంతో నాలుగు ఎకరాలు మాత్రమే నాటు వేశాను. మొత్తం నాలుగు బోర్లు ఉన్నప్పటికీ సక్రమంగా నీళ్లు పోయడంలేదు. మామిడాల వద్ద వాగు ప్రవహిస్తే బోర్లు బాగా పోస్తాయి. వర్షాలు పడకపోతే నాటు పెట్టిన వరి పొలం కూడా ఎండిపోయే పరిస్థితి ఉంటది. ప్రభుత్వం కాలువల ద్వారా చెరువులు నింపి రైతులను ఆదుకోవాలి.

– బైరు వెంకన్న, రైతు, మామిడాల

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

**శాలిగౌరారం:** విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిత్తలూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 43 మంది విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన 'గజ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గురువారం నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగ్‌లు, వాటర్ బాటిల్స్, స్టేషనరీ సామగ్రితో పాటు పాఠశాలకు రూ.80 వేల విలువ కలిగిన డెస్క్ బెంచీలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి మార్కెట్ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సంస్థ జనరల్ మేనేజర్లు జనార్దన్, అప్పలకొండ, సాంబమూర్తి, ఏఏపీఎస్ చైర్మన్ సోమలక్ష్మి, మాజీ సర్పంచ్ బొమ్మగాని రవి, లలిత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు ప్రియాంక, సత్తిరెడ్డి, చంద్రశేఖర్, ఖాదర్ పాషా, వనజాత, పూజ, లక్ష్మయ్య పాల్గొన్నారు.



చిట్యాల: స్కూల్ బ్యాగులతో విద్యార్థులు

**చిట్యాల:** హైదరాబాద్‌లోని గాజా ఇంజనీరింగ్ ప్రైవేటు లిమిటెడ్ చిట్యాల పట్టణంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సమకూర్చిన డెస్క్ బెంచీలు, స్కూల్ బ్యాగులు, జామెట్రీ బాక్సులు, నోట్ పుస్తకాలను గురువారం ఆ సంస్థ మేనేజర్ వి.జనార్దన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు చదువు నేర్పిన ప్రస్తుతం చిట్యాల జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కోణం శ్రీనివాస్ సూచన మేరకు పాఠశాలకు సహకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అంబటి సత్తయ్య, ఏ.పద్మజ, గాజా సంస్థ ప్రతినిధులు ఎస్.సాంబమూర్తి, జి.అప్పలకొండ, ఉపాధ్యాయులు కంచరకుంట్ల సుధాకర్‌రెడ్డి, బాదం భిక్షపతి, సైదులు, మంజుల, శంకర్, సాధిక్ పాల్గొన్నారు.



శాలిగౌరారం: బ్యాగ్‌లతో చిత్తలూరు జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు

## విద్యతో ఉజ్వల భవిష్యత్తు

**రామగిరి(నల్లగొండ):** విద్యతో ఉజ్వల భవిష్యత్తు కలుగుతుందని ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అన్నారు. ఎన్జీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం సైన్స్ విద్యార్థులకు గురువారం ఓరియెంటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో విద్యనభ్యసించడానికి కావాల్సిన వసతులు ఉన్నాయని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ అందుబాటులో ఉన్నాయన్నారు. టీఎస్‌కేసీ ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పరంగి రవికుమార్, సీఓఈ బత్తిని నాగరాజు, అధ్యాపకులు డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ వెల్దండి శ్రీధర్, డాక్టర్ వైవీఆర్ ప్రసన్నకుమార్, డాక్టర్ ఏ. మల్లేశం, శివరాణి, సుధాకర్, శిరీష, అంజయ్య, చంద్రయ్య, కందుకూరి దుర్గాప్రసాద్, మహేశ్వరీ, కృష్ణ, సిద్దేశ్ పాల్గొన్నారు.

## అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలి

**నల్లగొండ టౌన్ :** అర్హత కలిగిన వారందరికీ ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సయ్యద్ హాశం డిమాండ్ చేశారు. నల్లగొండలో గురువారం జరిగిన సీపీఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బోదకాలు, టీబీ వ్యాధిగ్రస్తులు, కల్లుగీత, చేనేత వృత్తిదారులు దరఖాస్తులు పెట్టుకొని నాలుగేళ్లుగా కొత్త పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు పెంచి ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, కుంభం కృష్ణారెడ్డి, అవుట రవీందర్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**కట్టంగూర్ :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్(సీహెచ్ఓ) సీహెచ్ నర్సింగరావు అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం కట్టంగూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షపు నీరు నిలువ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ అంబటి అంజయ్య, ఏఎన్ఎం జి వరలక్ష్మి, ఆశా వర్కర్‌లు పద్మావతి, ధనలక్ష్మి, సునిత, శైలజ, జానకి, కొంక ఆంథోని గఫూర్ పాల్గొన్నారు.

## శాలిగౌరారంలో వర్షం


**శాలిగౌరారం:** మండల కేంద్రంలో గురువారం 14.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. వర్షానికి వీధులు, రోడ్లు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు కుంటలను తలపించాయి. శాలిగౌరారం ప్రాజెక్టు ఆయకట్టు పంట కాలువలతో పాటూ వాగులు పొంగి ప్రవహించాయి. వర్షం పడడంతో మెట్ట రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## 'ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నేతకు లేదు'

**కేతేపల్లి:** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నేత నలగాటి ప్రసన్నరాజ్‌కు లేదని ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకుడు అల్లి అంజన్‌కుమార్‌యాదవ్ అన్నారు. గురువారం కేతేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే వీరేశంపై ప్యాకేజీల కోసం పనిచేసే ప్రసన్నరాజ్ విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎమ్మెల్యేపై మరోసారి తప్పుడు విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మున్న అశోక్, నాయకులు వెంబడి అఖిల్, వంటిపాక శివ, నన్నెపాక ప్రణయ్, మైనం శివ, తదితరులు పాల్గొన్నారు.

**కట్టంగూర్ :** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్‌కు లేదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కత్తుల వెంకన్న అన్నారు. గురువారం కట్టంగూర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగదీష్‌రెడ్డి మెప్పు కోసం ప్రసన్నరాజ్ పడేపాట్లు చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారు కృష్ణ, మర్రి రాజు, ధార భిక్షం, పులిగిళ్ల అంజయ్య, ఎడ్ల రాములు, గద్దపాటి దానయ్య, మేడి విజయ్, ఊట్కూరి రాజశేఖర్ ఉన్నారు.

## ఘనంగా అమ్మవారి వడి బియ్యం మహోత్సవం



పూజలో పాల్గొన్న మహిళలు

**నకిరేకల్ :** పట్టణంలోని సంతోష్‌నగర్‌లో గల శ్రీ స్వయంభూ కాళికామాత ఆలయంలో బోనాల పండుగ ముగిసిన నేపథ్యంలో గురువారం అమ్మవారి వడి బియ్యం కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 200 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, నకిరేకల్ నాలుగో వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గాజుల సుకన్యశ్రీనివాస్ ప్రారంభించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మదేవర రవిశంకర్, ఆలయ కమిటీ చైర్మన్ గర్రె మురళీమోహన్, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని వినతి



వినతి పత్రం అందిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

**శాలిగౌరారం:** తమకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ గురువారం మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీఓ జ్యోతిలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఈజీఎస్ పనుల సమీక్ష సమావేశాన్ని బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నాయకుడు ఎర్ర బుచ్చయ్య మాట్లాడుతూ మూడు నెలలుగా వేతనాలు అందించకపోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు బట్ట సైదులు, ఉపేందర్, సైదులు, లింగమ్మ, నీరజ, విజయ, అండాలు, సుజాత, రవి, కృష్ణ పాల్గొన్నారు.

## పదోన్నతితో బాధ్యతలు పెరుగుతాయి

**నల్లగొండ:** పదోన్నతితో బాధ్యతలు పెరుగుతాయని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. గురువారం నల్లగొండలోని తన కార్యాలయంలో పదోన్నతి పొందిన ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లకు పట్టీలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. చింతపల్లి, దేవరకొండ పీఎస్‌లలో కానిస్టేబుళ్లుగా పనిచేస్తున్న రాజారాంనాయక్, రవినాయక్ హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందడంతో వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సంఘం అధ్యక్షుడు జయ రాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పదోన్నతి పొందిన కానిస్టేబుల్‌కు పట్టీ అందజేస్తున్న ఎస్పీ శరత్ చంద్ర పవార్

## గౌడ కులస్తుల హక్కుల సాధనకు కృషి

**చిట్యాల:** గౌడ కులస్తుల హక్కుల సాధనకు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ గీత కార్మిక సంఘం కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జనగాం రవీందర్‌గౌడ్ అన్నారు. చిట్యాలలో గురువారం జరిగిన సంఘం జిల్లా సాంస్కృతిక విభాగం కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గౌడ హక్కుల సాధనకు జరుగుతున్న పోరాటంలో సాంస్కృతిక విభాగం పాత్ర కీలకమైందన్నారు. గౌడ కులస్తుల హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం సాంస్కృతిక విభాగం అధ్యక్షురాలిగా వంగాల సుమలతగౌడ్, ప్రధానకార్యదర్శిగా అంతటి సదానందం, కోశాధికారిగా గంగాపురం సాయి శశాంక్‌గౌడ్, కార్యదర్శిగా బొడిగె విజయ్‌కుమార్ గౌడ్, ఉపాధ్యక్షురాలుగా సముద్రాల మమతగౌడ్, అనంతుల నర్సింహగౌడ్, ప్రచార కార్యదర్శిగా కోయగూర హేమలతగౌడ్, సంయుక్త కార్యదర్శులుగా బూరుగు గోపికృష్ణగౌడ్, గోపగోని అశోక్‌గౌడ్ ఎన్నికయ్యారు.

## పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్ : ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ :** కాంగ్రెస్ పాలనలో ఇళ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని, అన్ని గ్రామాల్లో శంకుస్థాపన చేయడం కూడా పూర్తయిందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ మండలం చందుపట్ల, మర్రూర్, మంగళపల్లి, నర్సింహాపురం, పాలెం, వల్లాభాపురం, ఓగోడు, నడిగూడెం, కడపర్తి, గొల్లగూడెం, చందంపల్లి గ్రామాల్లో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. విడతల వారీగా ఇళ్లు లేని పేదలందరికీ ఇళ్లు ఇస్తామన్నారు. ప్రజాపాలన వచ్చాక రేషన్‌కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ,ం ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ గుత్తా మంజులమాధవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారి కిరణ్, గృహ నిర్మాణ ఏఈ మధుశాలిని, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, బచ్చుపల్లి గంగాధర్‌రావు, నకిరేకంటి ఏసుపాదం, గాదగోని కొండయ్య, యాసా కరుణాకర్‌రెడ్డి, దాసరి వీరార్జున్‌రెడ్డి, నకిరేకంటి నరేందర్, మాద ఎల్లేష్, రాజేందర్, అంబటి జితేందర్, బెజవాడ సైదులు తదితరులు పాల్గొన్నారు.

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం**

**కట్టంగూర్ :** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం కట్టంగూర్ మండలంలోని గార్లబాయిగూడెం, చెర్వుఅన్నారం, అయిటిపాముల, కట్టంగూర్, రామచంద్రాపురం, పామనగుండ్ల, ఎరసానిగూడెం, ముత్యాలమ్మగూడెం, దుగినవెల్లి, భాస్కర్లబాయిగూడెం, పిట్టంపల్లి, ఇస్మాయిల్‌పల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇళ్లు మంజూరు కాని నిరుపేదలు ఆందోళన చెందవద్దని, విడతల వారీగా అర్హులందరికీ ఇళ్లు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, మాజీ జెడ్పీటీసీలు సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, రెడ్డిపల్లి సాగర్, నంద్యాల వెంకట్‌రెడ్డి, ఎడ్ల పెదరాములు, బెజవాడ సైదులు, మిట్టపల్లి శివ, మాద లింగస్వామి, మర్రి రాజు, గద్దపాటి దానయ్య, బూర్గు శ్రీనివాస్, ముత్యాల లింగయ్య, అంజన్‌కుమార్ తదితరులున్నారు.

## ఎన్ని ప్రాజెక్టులు నిర్మించారో చర్చకు సిద్ధమా?

- మాజీ మంత్రి జగదీష్‌రెడ్డికి సవాల్ విసిరిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ :** 'బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల మంత్రిగా ఉండి నల్లగొండ జిల్లాలో ఎన్ని ప్రాజెక్టులు నిర్మించావు.. ఎన్ని కాల్వలు పూర్తి చేసి ఎన్ని ఎకరాలకు సాగు నీరు ఇచ్చావో జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద చర్చకు సిద్ధమా' అని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సవాల్ విసిరారు. నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూ.8 లక్షల కోట్లు అప్పు చేసి జల దోపిడీకి పాల్పడి తెలంగాణ ప్రజల సొమ్మును దోచుకున్నది మీరు కాదా అని ప్రశ్నించారు. జగదీష్‌రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై మీడియాకు ప్రజంటేషన్ ఇవ్వడం చూస్తే ఆయన మైండ్ బ్లాక్ అయినట్లు ఉందన్నారు. కుంగిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టు గురించి జగదీష్‌రెడ్డి మాట్లాడం లేదన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎన్ని ఎకరాలకు సాగు నీరు అందించారు.. డిండి, శివన్నగూడెం, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వ, అయిటిపాముల లిఫ్టులను ఎందుకు పూర్తి చేయలేదని జగదీష్‌రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలోనే నాగార్జున సాగర్, శ్రీశైలం, మూసీ ప్రాజెక్టులు నిర్మించారని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో దళితులకు 3 ఎకరాలు భూమి, డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని చెప్పి హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ఈ సమావేశంలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ గుత్తా మంజులమాధవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు,, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, బచ్చుపల్లి గంగాధర్‌రావు, నకిరేకంటి ఏసుపాదం, గాదగోని కొండయ్య, యాసా కరుణాకర్‌రెడ్డి, దాసరి వీరార్జున్‌రెడ్డి, నకిరేకంటి నరేందర్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గోరింటాకు వేడుక



నల్లగొండ పట్టణంలోని హ్యాపీ హోమ్స్‌లో గోరింటాకు వేడుకలో మహిళలు

**రామగిరి(నల్లగొండ):** నల్లగొండ పట్టణంలోని హ్యాపీ హోమ్స్‌లో మహిళలు గోరింటాకు వేడుకను గురువారం ఘనంగా జరుపుకున్నారు. కాలనీకి చెందిన మహిళలు గోరింటాకు తీసుకువచ్చి, గౌరీదేవి ముందు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోరింటాకు నూరి, చేతులపై రకరకాల డిజైన్లలో పెట్టుకున్నారు. కార్యక్రమంలో పద్మానాయక్, సుజాత, వసుంధర, సరిత, పద్మ, శ్రీలత, శశికళ, జ్యోతి, సీత, మంగ, రమ, విజయ, శ్రీలత, సరళ, శారద, సునంద తదితరులు పాల్గొన్నారు.

**శాంతినగర్‌లో..**

**నల్లగొండ టూటౌన్:** నల్లగొండ పట్టణంలోని శాంతినగర్‌లో ఆషాఢమాసం సందర్భంగా మహిళలు గురువారం గోరింటాకు వేడుక జరుపుకున్నారు. కార్యక్రమంలో వసంత, శ్రీదేవి, పూలమ్మ, లక్ష్మీ, విజయ పాల్గొన్నారు.



శాంతినగర్‌లో గోరింటాకుతో మహిళలు

## సంఘం ఆశయాల సాధనకు పాటుపడాలి

**నల్లగొండ టౌన్ :** రిటైర్డు ఉద్యోగుల అసోసియేషన్ సంఘం ఆశయాల సాధనకు పాటుపడాలని రాష్ట్ర అధ్యక్షుడు జి.దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండలోని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా కార్యనిర్వాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘాల కాలపరిమితి ముగిసినందున వచ్చే కార్యవర్గ ఎన్నికల్లో సంఘం అభివృద్ధికి కృషి చేసే వారిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు ఎ.వెంకట్‌రెడ్డి, గాయం నారాయణరెడ్డి , శ్రీశైలం, మోహన్ రెడ్డి, రంగయ్య, మోహన్ రావు, ఆంజనేయులు, కృష్ణయ్య, నారాయణరెడ్డి, హుస్సేన్, పిచ్చిరెడ్డి, సంతోష్‌రెడ్డి, యాదగిరి, వెంకట్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, సత్యం, వాసుదేవ్ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**నకిరేకల్ :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సాయి మందిర వ్యవస్థాపక అధ్యక్షుడు కాసం లింగయ్య సహకారంతో నకిరేకల్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం 200 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప, మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రంజిత్‌కుమార్ క్లబ్ ప్రతినిధులు యానాల మోహన్‌రెడ్డి, కందాల పాపిరెడ్డి, ఎస్.రాంమోహన్‌రావు, ఎల్లపురెడ్డి యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 24న ఎమ్మార్పీఎస్ సదస్సు

**నల్లగొండ టౌన్:** ఈ నెల 24న జరిగే ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్ సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చింతా బాబు అన్నారు. గురువారం నల్లగొండలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో రామాంజి సైదులు, జానయ్య, నాగయ్య, పుల్లెంల యాదయ్య, ఏడుకొండలు, అబ్రహం, య ర్రాల శ్రీను, నాగేశ్వర్‌రావు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జగదీష్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

**నార్కట్‌పల్లి :** మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి హైదరాబాద్‌లో ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట నార్కట్‌పల్లి మాజీ ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, చెర్వుగట్టు మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు ప్రజ్ఞాపురం రామకృష్ణ, పాశం సత్తిరెడ్డి, బాణాల భాస్కర్‌రెడ్డి, సోమ మధుసూదన్‌రెడ్డి, శివ తదితరులు ఉన్నారు.